19వ వసంతంలోకి
# చురకలు
కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల
బుధవారం 09 జూలై 2025 పేజీలు : 8

## వెల్గటూర్ మండలంలో కలెక్టర్ ఆకస్మిక పర్యటన

**-పల్లెదవాఖాన పనుల పరిశీలన**



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, జూలై 8 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం స్థంబంపల్లి, కిషన్ రావు పేట,చెగ్యాం గ్రామాల్లో మంగళవారం జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఆకస్మిక పర్యటన చేశారు. స్థంబంపల్లి,కిషన్ రావు పేట గ్రామాల్లో నిర్మాణం జరుగు తున్న పల్లె ధవాఖన నిర్మాణాల ను ఆయన పరిశీలించారు. ఈ నిర్మాణ పనులు వేగవంతం చేసి వెంటనే ప్రారంభించాలని సంబం ధితఅధికా రులను ఆదేశించారు. అనంతరం చెగ్యాం గ్రామంలోని గ్రామపంచాయతీ, రైతువేదికల వద్ద నిర్వహించిన వనమ హెూత్సవ కార్యక్రమంలో పాల్గొని మొక్క లు నాటారు. మొక్కలు నాటడం ప్రతి ఒక్కరి బాధ్యతని,నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలని, వన మహెూత్సవంలో ప్రజలను భాగస్వాములను చేయాలని అధికారులకు సూచించారు. మండలం లో 2 లక్షల 18 వేల మొక్కలు నాటే లక్ష్యం ఉందని వర్షాలు పడుతున్న తరు ణంలో మొక్కలను నాటి పశువుల బారిన పడకుండా చూడాలని ఆదేశించారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య

- ప్రైవేటు నుంచి ప్రభుత్వ పాఠశాలకు 35 మంది విద్యార్థులు
- లింగాపూర్ ఎంపీపీఎస్ ఆదర్శనీయం
- తల్లిదండ్రుల సమావేశంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి





**చురకలు ప్రతినిధి కరీంనగర్ జూలై 8 :** అన్ని సౌకర్యాలతో కూడిన ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య అందుతోందని, ప్రైవేట్ పాఠశాలల నుండి 35 మంది విద్యార్థులు లింగాపూర్ ప్రభుత్వ పాఠశాలలో చేరడం ఇందుకు నిదర్శనమని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. మానకొండూరు మండలం లింగాపూర్ మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో మంగళవారం నిర్వహించిన తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశానికి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల సమావేశానికి పేరెంట్స్ కచ్చితంగా హాజరు కావాలని అన్నారు. అప్పుడే పిల్లల చదువు తీరును తెలుసుకోవచ్చని, ఉపాధ్యాయులతో మాట్లాడి మరింత మెరుగుపరచవచ్చని అన్నారు. ఐదవ తరగతి లోపు విద్యార్థుల పట్ల అత్యంత శ్రద్ధ అవసరమని, ప్రభుత్వ పాఠశాలలో ఆ దిశగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. లింగాపూర్ ప్రాథమికోన్నత పాఠశాలకు వివిధ ప్రైవేటు పాఠశాలల నుండి 35 మంది విద్యార్థులు ఈ విద్యా సంవత్సరంలో చేరడం గొప్ప విషయం అన్నారు. ఇందుకు కృషి చేసిన ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులను అభినందించారు. ఈ గ్రామంలో ఐదేళ్లు నిండిన అంగన్వాడి చిన్నారులు మొత్తం మంది ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చేరడం, ఏడవ తరగతి పూర్తి చేసిన నూరు శాతం విద్యార్థులు స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో చేరడం పట్ల కలెక్టర్ అభినందించారు. ప్రభుత్వ పాఠశాలలు ఏర్పాటు చేసే వాట్సాప్ గ్రూపులు, యూట్యూబ్ ఛానల్ ద్వారా తల్లిదండ్రులు ప్రభుత్వ విద్యా విధానాన్ని తెలుసుకోవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విద్యార్థుల తల్లిదండ్రులతో ముచ్చటించారు. రెండవ తరగతి విద్యార్థినిని ఒడిలో కూర్చుండబెట్టుకొని న్యూస్ పేపర్ చదివించారు. పలువురు విద్యార్థులు ప్రయోగాత్మకంగా నేర్చుకున్న అంశాలను కలెక్టర్ కు వివరించారు. అనంతరం తరగతి గదులను సందర్శించిన కలెక్టర్ విద్యార్థులకు సులభంగా అర్థమయ్యే రీతిలో తీసుకున్న చర్యల పట్ల అభినందించారు. ఈ కార్యక్రమంలో క్వాలిటీ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి, ఎంఈఓ మధుసూదన్, తహసిల్దార్ విజయ్ కుమార్, ఎంపీడీవో వరలక్ష్మి, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ జియ్యంగార్, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ పాల్గొన్నారు.

**ఇందిరమ్మ ఇంటి నిర్మాణం పరిశీలన**

మానకొండూరు మండలం లింగపూర్ లో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పరిశీలించారు. లబ్ధిదారు తాళ్ల భాగ్య కుటుంబ సభ్యులతో మాట్లాడి నిర్మాణంలో ఏమైనా ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. నిర్మాణం వేగంగా పూర్తి చేసుకోవాలని, దశలవారీగా సొమ్ము జమ చేయిస్తామని అన్నారు. లబ్ధిదారు ఇల్లు బేస్మెంట్ లెవెల్ పూర్తవుతున్నందున లక్ష రూపాయలు జమ చేసేలా తక్షణం చర్యలు తీసుకోవాలని ఎంపీడీవోను ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపీడీవో వరలక్ష్మి, తహసిల్దార్ విజయ్ కుమార్ పాల్గొన్నారు.

## వైఎస్సార్ పాలన స్వర్ణయుగం





- వైఎస్ అమలు చేసిన పథకాలు దేశానికి ఆదర్శం
- అభివృద్ధి, సంక్షేమంలో వైఎస్సార్‌ను అనుసరించాలి
- మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డి

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జూలై 8 :** వైఎస్సార్ పాలన స్వర్ణయుగమని, నాడు వైఎస్ అమలు చేసిన పథకాలు దేశానికి ఆదర్శంగా నిలిచాయని, అభివృద్ధి, సంక్షేమంలో వైఎస్సార్ ను అనుసరించాలని మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్లో కాంగ్రెస్ శ్రేణులతో కలసి వైఎస్సార్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ శ్రేణులతో కలసి కేకు కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. అనంతరం మాజీ మంత్రి జీవన్ రెడ్డి మాట్లాడుతూ జగిత్యాల నియోజకవర్గంతో వైఎస్సార్కు విడదీయరాని అనుబంధం ఉందన్నారు. వైఎస్సార్ హాయంలో రైతులకు ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ, రైతులకు మద్దతు ధర, ఫీజు రియిబర్స్మెంట్, 108 అంబులెన్స్ లాంటి ఉన్న ప్రజా పథకాలను అమలు చేసి దేశానికి ఆదర్శం నిలిచారని గుర్తు చేశారు. ఇండ్లు లేని నిరుపేదలకు అర్హత ప్రతిపాదికన రాజకీయాలకు అతీతంగా ఇండ్లు మంజూరు చేశారని, హైద్రాబాద్ అంతర్జాతీయ ప్రమాణాలతో ఎయిర్ పోర్టును నిర్మించారని, హైద్రాబాదు విశ్వనగరంగా ఖ్యాతి తెచ్చారన్నారు. వైఎస్సార్ ఒక -2లో

## ఘనంగా "అల్ఫోర్స్" నరేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు

**-ఘనంగా "అల్ఫోర్స్" నరేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు**



**చురకలు ప్రతినిధి కరీంనగర్ జూలై 8 :** తెలంగాణ రాష్ట్ర విద్యారంగంలో సమూల మార్పులు తేవడమే కాకుండా విద్యారంగంలో అనేక సంచలనాత్మక ఫలితాలు సాధిస్తూ ఎంతోమంది విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తునందిస్తూ విద్యా ప్రపంచానికి మార్గదర్శకులుగా ఉంటున్నారని పలువురు కాంగ్రెస్ నాయకులు - స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు - కార్యకర్తలు - అభిమానులు స్థానిక కరీంనగర్ జిల్లా కేంద్రంలోని వివిధ ప్రాంతాలలో అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత వివిఎస్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ప్రముఖ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ వి. నరేందర్ రెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసినటువంటి వివిధ కార్యక్రమాలలో వారు పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర విద్యారంగానికి నరేందర్ రెడ్డి ఒక ఐకాన్ అని మరియు వారు అంకితభావానికి గొప్ప నిర్వచనం అని చెప్పడంలో ఎటువంటి అతిశయోక్తి లేదని వారు తెలిపారు. గ్రామీణ స్థాయి నుండి జాతీయ అంతర్జాతీయ స్థాయిలో ఖ్యాతి సాధించిన గొప్ప విద్యావేత్త నరేందర్ రెడ్డని వారు ప్రశంసించారు రానున్న రోజుల్లో సమాజానికి అసలైన ప్రజా నాయకుడు అవుతారని ఆదర్శనీయమైన ప్రతినిధిగా నిలుస్తారని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక తెలంగాణ చౌక్లో జిల్లా యువజన కాంగ్రెస్ వారి ఆధ్వర్యంలో భారీ కేకు ఏర్పాటుచేసి కట్ చేసి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అంధుల -2లో

# గిరిజన పండుగ..శీత్ల భవాని వేడుక

**-శీత్ల భవాని వేడుకలలో తండాల వాసులు**
**-సాంప్రదాయ వస్త్రాలతో అటవిలో పూజలు**
**-నైవేద్యాలతో అటవీ ప్రాంతాలకు తరలిన గిరిజనులు**

**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జులై (08) :** గిరిజనుల ఆరాధ్య దైవం శీతాభవాని అమ్మవారి వేడుకలు ఘణంగ జరిగాయి.మంగళవారం జగిత్యాల జిల్లా ఇబ్రహింనట్నం మండలంలోని ఎర్రపుర్,డబ్బ, వేములకుర్తి,తిమ్మపుర్ తండ,ఫకీర్ కోండాపుర్ తండాలు శిత్ల భవాని ఉత్సవాలకోసం ఒక్కరోజు ముందంగానే ముస్తా బయ్యాయి. అడవి బిడ్డల ప్రత్యేక పండుగగా శీతాభవానిని వేడుకుంటారు. వర్షాకాలం ఆరంభమై పెద్దపూసల కార్తీలో గిరిజన తండాలో శీతా పండుగ జరుపుకోవడం ఆనవాయితీ.జూలై తొలి, రెండో మంగళవారాల్లో సంప్రదాయ బద్ధంగా పండుగ జరుపుకుంటారు. తండాల పోలిమేర్ల వద్ద శీత్ల భవానిని ప్రతిష్టించి యువతులు బోనాలు,తదితర పుజ సామగ్రి నైవేద్యంను ఎత్తుకుని అక్కడికి చేరుకుంటారు.కోళ్లు, మేకలు, గొర్రెలను బలిచ్చి మొక్కులు చెల్లించు కుంటారు. పశువులన్నిం టినీ ఒక చోట చేర్చి బలి ఇచ్చిన మేక పేగు మీదుగా వాటిని దాటిస్తారు.బావి నుంచి తెచ్చిన నీటిని వాటిపై చల్లుతారు.ఆ కారణం గానే దీనికి దాటుడు పండుగగా



పేరొచ్చింది.గిరిజన యువతుల నృత్యా లు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయి.

**నైవేద్యాలతో అటవీ ప్రాంతాలకు..**

శీత్ల భవాని వేడుకలను పురస్కరిం చుకుని ఉదయమే గిరిజనులు తండల నుండి నైవేద్యాలతో ఊరేగింపుగా అటవీ ప్రాంతానికి తరలివెళి.అక్కడ తమ దేవ తలైన శీత్లభవాని,తుల్జా భవాని, మసూరి భవాని,అంబ భవాని, దుర్గా భవాని,మాతలకు మొక్కులు చెల్లించు కున్నారు.పిల్లపాపలు ,పశు సంపద బాగుండాలని, పంటలు సంమృద్ధిగా పండాలని,వర్షాలుబాగా కురువాలని పూజలు చేశారు.అనం తరం గిరిజన మహిళల నృత్యాలు చేశారు. శీతా భవాని తల్లిని ప్రధాన దేవతగా కొలు స్తారు.పెళ్లికాని యువతులు అమ్మవారికి నైవేద్యం సమర్పించి మంచి వరుడు దొరకాలని వేడుకున్నారు.మూడు రోజుల పాటు జరుపుకునే ఈ పండుగ కోసం సుదూర ప్రాంతాల్లో ఉద్యోగాలు, వ్యాపారాల రీత్యా స్థిరపడినవారు సైతం స్వగ్రామాలకు చేరుకుని ఉచ్చవాలలో పాల్గొన్నారు.

**ప్రతి సవత్సరం తండలో ఉత్సవాలు**

**బుక్య దత్తద్రి నాయక్**

**...వేములకుర్తి**



ప్రతి సవత్సరం శీత్లభావని అమ్మవారి కి తండలోనుండి ప్రతి ఇంట్లో నుండి నైవేద్యం తో అటవిలో ఉన్న అమ్మవారి కీ సాంప్రదాయం బద్దంగా వెళ్ళి మెక్కులు చెల్లించి. పిల్లపాప,పాడి పంటల ను చల్లంగా చుడలని అమ్మను వేడుకోని వనం లోనే వనభోజనాలు చెసివస్తాం.

**అమ్మవారి ని కోలిస్తె కోరికలు నెరవేరుతాయి**

**బుక్య లలిత బాయి**

శీతాభవాని అమ్మవారిని కొలిస్తే కోరికలు నెరవేరుతాయి. పశుసంపద, పంటలు, ఆయురారోగ్యాలతో ఉండా లని పండగరోజు అమ్మవారిని కొలుస్తాం.పిండి నైవే ద్యాలను



ఊరేగింపుగా తీసుకెళ్లి మొక్కులు చెల్లిం చుకుంటాం.ఏటా ఇదే మాసంలో పండుగ జరు పుకోవడం ఆనవాయితిగా వస్తుంది.

**సాంప్రదాయ బద్దంగా వెళ్ళి పుజిస్తున్నం**

**జమున బాయి**



గతకోన్ని సవత్సరల నుండి అనవాయితిగా వర్షకాలం మెదలు తండ లలో పుర్వికులు అచరంగా వస్తున్న ఉత్సవాలు మహిళలు, చిన్నారులు గిరిజన సాంప్రదాయం ప్రకారం దప్పు చప్పులతో మహిళలు,చిన్నరులు అటా పాటలతో అటవి ప్రాతం చెరుకుని అమ్మవారిని పుజించి మెక్కలు చెల్లించుకుంటాం.

# పేదలపాలిట దేవుడు వైఎస్ఆర్

**-బుగ్గారంలో ఘనంగా వైయస్సార్ జయంతి వేడుకలు**

**జగిత్యాల ప్రతినిధి జులై (08) :** పేదల పాలిట దేవుడు స్వర్గీయ వై ఎస్ రాజశేఖర్ రెడ్డి అని బుగ్గారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేముల సుభాష్ అన్నారు.జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రంలోని రైతువేధిక వద్ద మంగళవారం నిర్వహించిన దివంగత మహానేత



తెలుగు రాష్ట్రాల గుండె చప్పుడైన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర 16వ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి 76 వ జయంతి వేడుకలను బుగ్గారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేముల సుభాష్ ఆధ్వర్యంలో నాయకులు ఘనంగా నిర్వహించారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేముల సుభాష్ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా రాజశేఖర్ రెడ్డి గారు చేసిన 108,104, ఆరోగ్యశ్రీ ఉచిత కరెంటు, రైతులకు రుణమాఫీ, ఉపాధిహామీ పథకం లాంటి ఎన్నో సేవలను అందించారని గుర్తు చేశారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు నగునూరి నర్స గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ తాండ్ర అశోక్ రావు,మాజి సర్పంచ్ లు తాండ్ర సత్యనారాయణ,కొండపల్లి సంతోష్ రావు,కాంగ్రెస్ పార్టీ నాయకులు గజ్జెలరాజు,కుంట మహేష్, గజ్జెల విజయ్, నంది తిరుపతి, బండారి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సీత్లా భవాని ఉత్సవాలు

**చురకలు విలేకరి, కొడిమ్యాల, జులై 8 :** కొడిమ్యాల మండలంలోని గంగారాంతండాలో మంగళవారం గిరిజనలు సీత్లా భవాని ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా బంజారా సంస్కృతిలో సాంప్రదాయ బద్దంగా గ్రామస్తులు అమ్మవార్లకు నైవేద్యం సమర్పించి



మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో సుజాత వినోద్‌నాయక్, సువ్వాలి, శంకర్, భూక్య రెడ్డి నాయక్, తిరుపతి, గోవిందు, నర్సింహ, కిషన్, నందు, నరేష్, రాకు, రవి, తిరుపతి, విక్రమ్, సురేష్, శ్రీనివాస్, రవీందర్, మహేష్, దీప్ సింగ్, ప్రశాంత్, అభిలాష్, నవీన్, విశాల్, జశ్వంత్, కళ్యాణ్, సిద్ధు, అర్వింద్, అక్షయ్, మేఘన, తేజావత్ రాజ్య, లాల్ సింగ్, తదితరులు పాల్గొన్నారు.

## రాయితీపైన కంది విత్తనాలు పంపిణీ ప్రారంభం



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జులై (08) :** జాతీయ ఆహార భద్రత మిషన్ పథకం(ఎన్ యఫ్ ఎస్ ఎం)కార్యక్రమం లో భాగంగా మంగళవారం జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలకేంద్రం లోని రైతు వేదికలో ఇబ్రహింపట్నం మండల వ్యవసాయ శాఖ అధ్వర్యం కంది విత్తనాల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. రైతులకి నాణ్యమైన విత్తనాలు అందించి పప్పు జాతి పంటలు విస్తీర్ణన్నీ పెంచి తద్వారా ఆహార భద్రత సాధించడం,నేల ఆరోగ్యాన్ని కాపడం ఈ పథకం యొక్క ముఖ్య ఉద్దేశ్యమనీ ఎఓ పెర్కొన్నారు. 100% రాయితీ పైన విత్తనాలు పంపిణీ చేయడం జరుగిందన్నారు.ఈ కార్యక్రమం లో మార్కెట్ కమిటీ చైర్మన్ బోరిగాం రాజు, మండల వ్యవసాయ అధికారి రాజ్ కుమార్, వైస్ చైర్మన్ వెంకట్ రెడ్డి, నాయకులు శ్రీకాంత్ రెడ్డి, ఎఇఓలు లు వినోద్, రవళిక, సాయికృప రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి వివేక్‌ను కల్సిన జువ్వడి కృష్ణారావు



**చురకలు ప్రతినిధి కోరుట్ల జూలై 08 :** తెలంగాణ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి డాక్టర్ గడ్డం వీవేక్ వెంకటస్వామి తో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వడి కృష్ణారావు మంగళవారం హైదరాబాద్ లో సచివాలయం నూతన ఛాంబర్ లో భేటీ అయ్యారు రాష్ట్ర గ్రంధాలయసంస్థ చైర్మన్ రియాజ్ తోపాటు మంత్రిని మర్యాద పూర్వక ముగా కలసి నట్లు జువ్వడి కృష్ణారావు పేర్కొన్నారు.

## అత్యాచారం కేసులో నిందితుడి అరెస్టు

**చురకలు విలేకరి, ధర్మపురి, జులై 8 :** ధర్మపురి మండలంలోని ఓ గ్రామానికి చెందిన 19 ఏళ్ల యువతిపై పది రోజుల క్రితం అత్యాచారం చేసిన గంగాధర్ అనే వ్యక్తిని బాధితురాలి ఫిర్యాదు మేరకు అరెస్టు చేసినట్లు ధర్మపురి ఎస్ఐ ఉదయకుమార్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం బాధిత యువతి ఫిర్యాదు మేరకు అత్యాచారం చేసిన గంగాధర్ పై కేసు నమోదు చేసి, నిందితున్ని అదుపులోకి తీసుకోని రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు.

## హెచ్.టి వినియోగదారులతో ముఖాముఖి




**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జులై 8 :** జగిత్యాల జిల్లా కేంద్రంలోని విద్యుత్ ప్రగతి భవన్లో మంగళవారం టిజి ఎన్పిడిసిఎల్ ఎస్ఈ సుదర్శనం హెచ్టి వినియోగదారులతో ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్.టి వినియోగదారులకు అందుతున్న సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎస్ఈ సుదర్శనం మాట్లాడుతూ ప్రస్తుతం అందిస్తున్న సేవల్లో ఏలాంటి సమస్యలున్నా వెంటనే పరిష్కారించడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. ఉత్తమ సేవలు అందించడానికి పలు సూచనలను వినియోగదారుల నుండి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డిఈలు గోపికృష్ణ, గంగారాం, మధుసూదన్, హెచ్.టి వినియోగదారులు పాల్గొన్నారు.

# కోటి మహిళల్ని కోటీశ్వరులు చేసే కార్యక్రమం

### -ఇబ్రహీంనట్నంలో ఇందిరా మహిళా శక్తి సంబరాలు

**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం జులై (08) :** కోటి మహిళల్ని కోటీశ్వరులు చేసే కార్యక్రమంలో భాగంగా ఇందిరా మహిళా శక్తి సంబరాలు జగిత్యాల జిల్లా ఇబ్రహీంనట్నం మండల కేంద్రం లోని మంగళవారం స్త్రీ శక్తి మండల మహిళ సమైక్య ఎపిఓ శంకర్ అధ్వర్యం లో ఇబ్రహీంపట్నం ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా సంస్థ ప్రారంభం నుండి ఇప్పటివరకు సాధించిన ప్రగతిని వివరించడం జరిగిందని,అదేవిధంగా 2025 20వ సంవత్సరానికి గాను సాధించవలసిన ప్రగతిని ప్రణాళిక



వేసుకోవడం జరిగిందని,నూతన సంఘాల ఏర్పాటు,వృద్ధుల సంఘాలు వికలాంగుల సంఘాలు అదేవిధంగా కిషోర్ బాలికల సంఘాల ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేయడం జరిగిందని,సాధించిన ప్రగతిలో భాగంగా మహిళా సంఘాలకు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ స్కూల్ యూనిఫామ్స్ కుట్టించడం,పెరటి కోళ్ల పెంపకం.. మదర్ యూనిట్, బ్యాక్ ఆర్డర్ పౌల్ట్రీ నిర్వహణ, రాజకీయ ఎదుగుదల అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ మెంబర్గా ప్రభుత్వ పాఠశాలల తనిఖీ, గేదెల పెంపకం,ఎంటర్ప్రైజెస్ ద్వారా రకరకాల ఆదాయ అభివృద్ధి కార్యక్రమాల నిర్వహణ, లోన్ బీమా ఇన్సూరెన్స్ ప్రభుత్వం మహిళా సంఘాలకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ప్రమాద బీమా తదితరాంశాలన్నీ కూడా చర్చించడం జరిగిందని,ఈ సంవత్సరం ప్రత్యేకంగా మండల సమైక్య ద్వారా బస్సు కొనుగోలు చేసి మెట్ పల్లి డిపో ద్వారా నడిపించడం జరుగుతుంది.. అంతేకాకుండా ఈ సంవత్సరం మరింత కొత్తగా కార్యక్రమాలు స్త్రీల హక్కులకు సంబంధించి,పౌష్టికాహార లోపం గురించి,గుప్పెడు బియ్యం నిరుపేద సంఘ సభ్యులకు ఆర్థిక స్వావలంబన, నిరక్షరాస్యులని అక్షరాస్తులు చేసే కార్యక్రమం నిర్వహించారు. అనతరం ఉత్తమ ప్రతిభ కనబరిచిన గ్రామ సంఘ అధ్యక్షురాలను శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ శంకర్, సీసీలు సురేఖ, సాయందర్, రాజశ్రీ మండల సమైక్య సిబ్బంది, అన్ని గ్రామాల అధ్యక్షురాలు, గ్రామ సంఘ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# వెల్గటూర్‌లో ఇందిరా మహిళా శక్తి సంబరాలు

### -అభివృద్ధిపథంలో మహిళా సంఘాలు

**చురకలు, విలేఖరి, వెల్గటూర్, జులై 8 :** రాష్ట్ర ప్రభుత్వం స్వశక్తి సంఘాల ద్వారా మహిళలను కోటీశ్వరులను చేయాలన్న దృక్పతంతో పనిచేయడంతో మంగళవారం జగిత్యాల జిల్లా వెల్గటూర్,ఎండపల్లి మండలాల కు సంబంధించి వెల్గటూర్ మండల సమాఖ్య లో ఇందిరా మహిళా శక్తి సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. రెండు మండలాల విఓలు గ్రామ సంఘాల అధ్యక్షురాళ్లు ఈ సమావేశం లో పాల్గొన్నారు. ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో భాగంగా మహిళా సంఘాల ప్రగతి గురించి చర్చించి సంఘాల అభివృద్ధి గురించిన వివరాలను వెల్లడించారు.రాష్ట్రప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి మహిళల ఆర్థిక అభివృద్ధి కిఅధిక ప్రాదాన్య తనిస్తూ తెలంగాణ రాష్ట్రం లోని ప్రతి మహిళను కోటీశ్వరు రాళ్ళ ను చేస్తామని ముఖ్యమంత్రి



ప్రకటించడం సంతోషంగా ఉందన్నారు. మహిళలు ఆర్టీసి బస్సులోఉచిత ప్రయాణం కోసం వెల్గటూర్ మండలం కుఒకబస్సు ను మంజూరి చేసినట్లు తెలిపా రు. అదేవిదంగా మహిళలను వ్యాపారవెత్తలుగాతీర్చిదిద్దడానికి,బ్యాంకు లింకేజీ రుణాలు 2024-2025 సంవత్సరానికి గాను 49.62 కోట్లు వెల్గటూర్ మండల మహిళా సభ్యులకి ఇప్పించినట్లు ఈ ఆర్థిక సంవత్స రం 2025-2026 కు గాను 980 సంఘాలకు 61 కోట్లు లక్ష్యంగా పెట్టుకోగ ఏప్రిల్ 25 నుండి ఇప్ప టి వరకు 9 కోట్ల రూపాయలు ఉమ్మడి వెల్గటూర్ మండల మహిళా సంఘాల సభ్యులకు ఇప్పించిన్నట్లు సమావేశంలో తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశా లలో గ్రామసంఘంఅధ్యక్షురాలు చైర్మన్ గా ఉండి స్కూల్ మర మ్మతులు, కొత్త పిల్లల్ని చేర్పించడం,రెగ్యులర్గా సమావేశాలకు హాజరు కావడం వంటి పలు పనులు చేపడుతున్నటకు పేర్కొ న్నారు.2024-2025 ఆర్థిక సం,లో పిఎంఎఫ్ఎంఈ స్కీమ్ క్రింద 21 మంది సభ్యుల కు గాను ఒక కోటి 97 లక్షల రూపాయలు 35% సబ్సిడీతో అందజేయడం జరిగిందన్నారు. మండలంలోని 43 స్కూళ్లకు సంబం ధించి స్కూల్ పిల్లలకు యూనిఫామ్ డ్రెస్సులు కుట్టించి న్నట్లు,మండలంలోని మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న లోన్ భీమా ద్వారా 10 మంది చని పోయిన మహిళలు తీసుకొన్న ఋణం మొత్తం 9,83,658 రూపాయలు వారి వారి లోన్ ఖాతాకీ జమ చేసినట్లు, మహిళ సంఘాలకి సంబందించిన వడ్డీ లేని రుణాలు కూడా మంజూరు చేయడం జరిగిందని ఇట్టి డబ్బులు జులై 12.2025 నుండి వారి వారి సంఘాల ఖాతాలకు జమ చేయడం జరుగుతుందని తెలిపారు.ఇలా ప్రగతిపథంలో నడుస్తున్న ఉమ్మడి వెల్గటూర్ మండల మహిళా సమాఖ్యలో జరుపుకొన్న సంబరాల కార్యక్ర మానికి డిఆర్డీ ఓ రఘువరన్ ముఖ్య అతిధిగా పాల్గొని ఆర్థికంగా అభివృద్ధి చెందిన మహిళలను సన్మానించారు.మండల సమాఖ్య ఆవరణలో మొక్కలు నాటారు. కార్యక్రమంలోమండల సమాఖ్య అధ్యక్షు లు రజిత,కార్యదర్శి మౌనిక, కోశాధికారి మాధవి ఏపీఎం ఆర్, చంద్రకళ సిసిలు మురళి,గంగారాం,తిరుపతి,సతీష్, ప్రేమలత,రెండు మండ లాలవిఓ అధ్యక్షులు,విఓఎలు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరం విజయవంతం

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జులై 8 :** జగిత్యాల పట్టణంలోని శుభమస్తు కన్వేన్షన్ హాల్లో మంగళవారం ఎల్.జి రామ్ హెల్త్ కేర్ అండ్ వెల్ఫేర్ సోసైటీ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎమ్మెల్సీ ఎల్.రమణ సౌజన్యంలో అపోలో రీచ్ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరం విజయవంతమైంది. ఈసందర్భంగా వైద్యులు పట్టణానికి చెందిన వివిధ వార్డుల నుండి వచ్చిన ప్రజలకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అనంతరం జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్




మాట్లాడుతూ సమాజానికి ఉపయోగపడేలా ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం అభినందనీయమన్నారు. అనంతరం స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎల్.రమణ మాట్లాడుతూ అందరికీ వైద్యం అందాలనే ఒక సదుద్దేశ్యంతో ఎల్జి రామ్ హెల్త్ కేర్ అండ్ వెల్ఫేర్ సోసైటి సౌజన్యంలో అపోలో రీచ్ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఏర్పాటు చేశామని, ఉచిత వైద్య శిబిరాన్ని విజయవంతం చేయడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్,మాజీ మున్సిపల్ చైర్పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్, నాయకులు గట్టు సతీష్, అయిల్నేని సాగర్రావు, అపోలో రీచ్ ఆస్పత్రి వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పత్తి, ఆయిల్ పామ్ సాగుపై అవగాహన



**చురకలు విలేకరి, మెట్‌పల్లి రూరల్, జులై 8 :** ప్రతి మంగళవారం రైతునేస్తం కార్యక్రమంలో భాగంగా పత్తి,ఆయిల్ పామ్ సాగుపై శాస్త్రవేత్తలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులకు అవగాహన కల్పించినట్లు జిల్లా వ్యవసాయ అధికారి భాస్కర్ అన్నారు. ఈ మేరకు మండలంలోని చౌలమద్ది రైతువేదిక క్లస్టర్ లో శాస్త్ర వేత్తలచే వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పత్తి యాజమాన్య సాగు, ఆయిలపామ్ సాగు పద్ధతుల పైన రైతులకు అవగాహన కల్పించారు. అనంతరం డీలర్లకు ఏర్పాటు చేసిన సమావేశంలో ఆధునాతన ఈపిఓఎస్ యంత్రాలను డివిజన్ పరిధిలోని సొసైటీ మరియు ప్రైవేట్ డీలర్స్ కి పంపిణి చేశారు.ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు డి.రమేష్,మండల వ్యవసాయఅధికారి ఏ.దీపిక, ఏఈఓలు మరియు రైతులు పాల్గొన్నారు.

## బూత్ లెవల్ అధికారులకు శిక్షణ



**చురకలు విలేకరి,కోరుట్ల,జులై 8 :** కోరుట్ల పట్టణ మున్సిపల్ కార్యాలయం లో బూత్ లెవల్ అధికారులు, సూపర్వైజర్లకు ఎన్నికల కమిషన్ ద్వారా జాతీయ స్థాయి శిక్షణ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు.ఈ శిక్షణలో ఎన్నికల విధుల్లో నిఖార్సైన పనితీరు సమర్థత కోసం ఈ శిక్షణ ఉపయోగపడుతుందని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో కోరుట్ల తహసీల్దార్ కృష్ణ చైతన్య, మున్సిపల్ కమిషనర్ రవీందర్, బిఎల్వో సూపర్వైజర్లు, బిఎల్వోలు, గిరిధవార్లు అమర్, రాజేంద్ర రావు, సీనియర్ అసిస్టెంట్లు వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలి



**చురకలు విలేకరి,కోరుట్ల, జులై 8 :** కార్మిక శ్రామికుల హక్కులను భవిష్యత్ తరాలకు అందించేందుకు కార్మిక వ్యతిరేక విధానాలను వ్యతిరేకించేందుకు జులై 9న చేపట్టనున్న దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని అన్ని రంగాల కార్మికులకు ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు సుతారి రాములు పిలుపునిచ్చారు. మంగళవారం కోరుట్ల డివిజన్ కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయం ఎదుట కార్మికుల చేత జాతీయ సమ్మెకు సంబంధించిన వాల్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులను కార్పొరేట్ పారిశ్రామికవేత్తలకు బానిసలుగా మార్చే కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలి. ఎనిమిది గంటల పని విధానం కొనసాగించాలి. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి అని డిమాండ్ చేశారు.నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని, కనీస వేతనం నెలకు 26,000 కల్పించాలని, కాంట్రాక్ట్ కార్మికులను శాశ్వత ఉద్యోగులుగా మార్చాలని, అంగన్వాడి,ఆశా,మధ్యాహ్న భోజన వర్కర్లను స్కీం వర్కర్స్‌గా గుర్తించాలని, పీఎఫ్, ఇఎస్ఐ,పెన్షన్ వంటి సామాజిక భద్రతా పథకాలు అమలు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్,మధ్యాహ్న భోజనం,అంగన్వాడి,బీడీ,హమాలి కార్మికులు పాల్గొన్నారు.

# మహిళలను వేధిస్తే షీ టీంకు సమాచారం ఇవ్వండి

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జులై 8 :** మహిళలను వేధిస్తే షీ టీం కు సమాచారం ఇవ్వాలని షీటీం ఇంచార్జి మౌనిక అన్నారు.మంగళవారం రామగుండం సి.పి ఆదేశాల మేరకు, షీ టీమ్ ఇంచార్జ్ ఎస్సై లావణ్య ఆధ్వర్యం లో పెద్దపెల్లి,చింతలవడా లోని రైసింగ్ సన్ స్కూల్ లోని విద్యార్థులకు షీ టీం అవగాహన సదస్సు నిర్వహించడం జరిగినది. అందులో భాగంగా షీ టీం మెంబర్ మౌనిక మాట్లాడుతూ మహిళల భద్రత మరియు ఆన్లైన్ మోసాలపై మరియు యాంటీ డ్రగ్స్ పై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా మహిళల రక్షణ కోసం ప్రతి రోజు బస్టాండ్ మరియు ప్రధాన చౌరస్తాలో జన సమీకరణ ప్రాంతాల్లో కాలేజీల వద్ద షీ టీం నిరంతరంగా ఉంచడం జరుగు తుందని,ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మహిళలు విద్యార్థులు భయపడ కుండా 6303923700 నంబర్ కు ఫోన్ చేసి సమస్య తెలపాలని కోరారు. ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని స్పష్టం చేశారు. అలాగే అత్యాశకు పోయి సైబర్ క్రైమ్ ఆన్లైన్ మోసాలు ,లోన్ యాప్స్ గురవుతున్నారని వాటికి జోలికి పోకుండా ఉండాలని, ఎవరైనా ఆన్లైన్ మోసాలకు గురైతే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కి సమాచారం ఇవ్వాలని, అలాగే మహిళలకు ఏదైనా ప్రమాదం ఉన్నట్లయితే, బెదిరింపులకు గురైతే వెంటనే 100 నంబర్ కు డయల్ చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో షీ టీమ్ సభ్యులు స్నేహలత,సురేష్,మరియు కరస్పండెంట్ సాయిద్ అహ్మద్ మరియు హెడ్ మాస్టర్ హకీమ్ ఖాన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# మిడ్ మానేరు ప్రాజెక్టు కట్టించిన ఘనత వైస్సార్ దే

**-వైయస్సార్ సేవలు మరువలేనివి**

**-మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోమ్మాటి నర్సయ్య**

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట జులై 08 :** మిడ్ మానేరు ప్రాజెక్టు కట్టి ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేసిన ఘనత వైస్సార్ దేనని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోమ్మాటి నర్సయ్యలు ఆయన చేసిన సేవలను వారు కొనియాడారు.ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని పాత బస్టాండ్ లో దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలను మంగళవారం ఎల్లారెడ్డిపేట మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా జరిపారు ఈ సందర్భంగా డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయనకు కాంగ్రెస్ పార్టీ నాయకులు నివాళులు అర్పించారు .ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్యలు మాట్లాడుతూ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో ప్రజల కోసం ఆయన తెచ్చిన సంక్షేమ పథకాలను ఎన్ని ప్రభుత్వాలు మారినా ఇప్పటివరకు వాటిని కొనసాగించడం జరుగుతుం దన్నారు రాజీవ్ ఆరోగ్యశ్రీ ఫీజు రియంబర్స్మెంట్ ఇందిరమ్మ ఇండ్లు పెన్షన్లు 108.అంబులెన్స్ సౌకర్యం ఇప్పటివరకు ఎన్ని ప్రభుత్వాలు మారినా వాటిని కొనసాగించక తప్పనిసరి పరిస్థితి ఏర్పడిందన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గుండాటి రామ్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు లింగం గౌడ్ , గిరిధర్ రెడ్డి, మర్రి శ్రీనివాస్ రెడ్డి , మెండే శ్రీనివాస్ యాదవ్, వంగ మల్లారెడ్డి గంట బుచ్చగౌడ్,రఫీక్,బండారి బాల్ రెడ్డి, రోడ్డ రామచంద్రం, ఎడ్ల రాజ్ కుమార్, పొన్నాల మల్లారెడ్డి, నంది కిషన్, జంకే లచ్చిరెడ్డి, పందిళ్ళ శ్రీనివాస్ గౌడ్, పుల్లయ్య గారి తిరుపతి గౌడ్, ధ్యాగం లక్ష్మీనరసు ,పట్టణ మైనార్టీ అధ్యక్షులు నవాబ్, సోషల్ మీడియా ప్రతినిధి ఇలియాస్ బాబా తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు,



# ఈనెల 17న రైలు రోకో విజయవంతం చేయాలి

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జులై 8 :** భారత జాగృతి ఆధ్వర్యంలో ఈ 17న రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించతలపెట్టిన రైలు రోకో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జాగృతి జిల్లా అధ్యక్షులు పెంట రేజేష్ కోరారు. పెద్దపల్లిలో మంగళవారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ బీసీలకు రిజర్వేషన్ 42 శాతం పెంచి, పార్లమెంటులో బిల్లు ప్రవేశపెట్టాలని జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు, నిజామాబాద్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆదేశాల మేరకు ఈ పోరాటం చేయనున్నట్లు తెలిపారు.17న రైల్ రోకోలో జిల్లా జాగృతి నాయకులు, బీసీ నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. జాగృతి జిల్లా అధికార ప్రతినిధి అద్దె సదానందం మాట్లాడుతూ రాజ్యాధి కారం లక్ష్యంగా బీసీల అభ్యున్నతి కోసం ఈ పోరాటంలో కలిసి ప్రతీ ఒక్కరు కలిసి రావాలన్నారు.ఈ కార్యక్రమంలో పోల్సాని హారిక, బొల్లం భూమేష్, బొగ్గుల సాయి కృష్ణ, తోట హరీష్ గౌడ్, సకినాల ప్రతాప్, సలేంద్ర కొమురయ్య, నూనె శరత్, ఆకుల సాంబ శివరాజ్, సిద్ధ సతీష్, రమేష్, బొంకూరి ఐలయ్య, మాలిక్, శ్రీకర్, సునీల్, సన్నీ, తదితులు పాల్గొన్నారు. అనంతరం రైలు రోకో పోస్టర్లు విడుదల చేశారు.



# కమాన్‌పూర్ ధరణి ఆపరేటర్‌గా ఆవునూరి రవి

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జులై 8 :** కమాన్ పూర్ ధరణి ఆపరేటర్ గా అవునూరి రవి రామగిరి మండలం నుండి బదిలీపై వచ్చి మంగళవారం బాధ్యతలు స్వీకరించారు.పెద్దపల్లి జిల్లాలోని పలువురు ధరణి ఆపరేటర్లను బదిలీ చేస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులను జారీ చేశారు. బొట్ల సందీప్ పెద్దపల్లి నుండి రామగుండం కు, కలవేన రాకేష్ ధర్మారం నుండి ముత్తారం తహసీల్ కార్యాలయానికి, బోయినపల్లి రంజిత్ అంతర్గాం నుండి రామగిరి కి, గోడిసెల వేణు కుమార్ జూల పల్లి నుండి అంతర్గాం కు, సుంకపాక ప్రదీప్ కమాన్ పూర్ నుండి మంథని కి, చిత్తారి అజయ్ మంథని నుండి పాలకుర్తి కి, బంధవరం నరేష్ మంథని నుండి జూలపల్లి కి, పోసాని రాజ్ కుమార్ పాలకుర్తి నుండి పెద్దపల్లికి, పెనుగొండ సతీష్ రామగుండం నుండి ధర్మారం కు ఆయా మండలాల్లో రిపోర్ట్ చేయవలసిందిగా జిల్లా కలెక్టర్ ఉత్తర్వులను జారీ చేశారు.



## చట్టాలపై అవగాహన సదస్సు

**-సీనియర్ సివిల్ జడ్జ్ కం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి రాధిక జైస్వాల్**




**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట జులై 08 :** జిల్లా న్యాయ సేవాధికార సంస్థ రాజన్న సిరిసిల్ల జిల్లా ఆధ్వర్యంలో సిరిసిల్ల పట్టణంలోని 19వ వార్డులో గల పంచాయతీ రాజ్ గెస్ట్ హౌస్ లో న్యాయ విజ్ఞాన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సదస్సులో సీనియర్ సివిల్ జడ్జ్ కం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి రాధిక జైస్వాల్ గారు పాల్గొని చట్టాలపై అవగాహన కల్పించారు. గృహహింస మరియు మహిళలు ఎదుర్కొంటున్న అనేక చట్టాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో సిరిసిల్ల బార్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ.జూపల్లి శ్రీనివాసరావు, లోక్ అదాలత్ సభ్యులు శ్రీ.ఆడెపు వేణు, శ్రీ.గుర్రం ఆంజనేయులు, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ శ్రీమతి. ఈ.జ్యోతి, అడ్వకేట్లు శ్రీ.గెంట్యాల భూమేష్, తిరుపతి, అనుష, అరుణ, అలేఖ్య మరియు 19వ వార్డు మాజీ కౌన్సిలర్ శ్రీ.అన్నారం శ్రీనివాస్, ఆర్పిలు జి.జ్యోతి, డి.అనుష, టి.కావ్య మరియు వార్డు మహిళలు పాల్గొన్నారు.

## వాహనాలు తనిఖీ చేసిన పోలీసులు




**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జులై 8 :** కమాన్ పూర్ క్రాస్ రోడ్డు వద్ద పోలీసులు మంగళవారం వాహనాలను తనిఖీ చేశారు. వాహనదారుల నుండి వారి డాక్యుమెంట్లను తనిఖీ చేసి గతంలో ఏదైనా జరిమానా ఉంటే చెల్లించాలని ఎస్సై కొట్టే ప్రసాద్ ఆదేశించారు. ఎవరైనా వాహనాలు నడిపే సమయంలో మద్యం సేవిస్తే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ముఖ్యంగా ప్రతి వాహనదారుడు తమ వాహనాల యొక్క డాక్యుమెంట్లు తప్పకుండా దగ్గర ఉంచుకోవాలని పేర్కొన్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పకుండా హెల్మెట్ వాడాలని పేర్కొన్నారు. ప్రమాదాలు నివారించడానికి రోడ్డు భద్రత తప్పకుండా చూడాలని స్పష్టం చేశారు. ఆయన వెంట ఏఎస్ఐ ఖలీల్ ఖాన్ సిబ్బంది శంకర్, పసియుద్దీన్, మల్లయ్య, తదితరులు ఉన్నారు.

## ఈనెల 10న జరిగే సమావేశానికి హాజరుకండి



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జులై 8 :** పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఈనెల 10న జరిగే బహుజన సమాజ్ పార్టీ సమావేశానికి ప్రతి ఒక్కరూ హాజరుకావాలని పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు రాయ నరసయ్య కోరారు. పెద్దపల్లి జిల్లాలోని రామగుండం మంథని పెద్దపల్లి నియోజకవర్గాల కార్యవర్గ సమావేశం గురువారం ఉదయం 11 గంటలకు పెద్దపెల్లి జిల్లా కేంద్రంలోని కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు ఇరికిల్ల రాయ నరసయ్య అధ్యక్షతన నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా బి ఎస్ పి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జక్కుల వెంకన్న, రాష్ట్ర ఈసీ మెంబర్ మాతంగి అశోక్ హాజరవుతారని రాష్ట్ర అధ్యక్షుడు మంద ప్రభాకర్ ఆదేశానుసారం ఈ సమావేశం నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఇందులో సభ్యత్వ నమోదు పై మూడు నియోజకవర్గాల గురించి జనకళ్యాణ్ దివస్ గురించి స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎలా ముందుకెళ్లడం అనే విషయంపై చర్చ జరుగుతుందని పేర్కొన్నారు. మూడు నియోజకవర్గాల్లోని అసెంబ్లీ కమిటీలు మండల కమిటీలు సెక్టార్ బాత్ మహిళా కమిటీలు బివిఎఫ్ కమిటీలు హాజరుకావాలని పేర్కొన్నారు.

# వన మహోత్సవంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములవ్వాలి

**-కోరుట్ల మున్సిపల్ కమిషనర్ రవీందర్**



**చురకలు విలేకరి, కోరుట్ల, జులై 8 :** వన మహోత్సవంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములవ్వాలని కోరుట్ల మున్సిపల్ కమిషనర్ రవీందర్ అన్నారు. కోరుట్ల పురపాలక సంఘం ఆధ్వర్యంలో వన మహోత్సవం-2025 కార్యక్రమాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ రవీందర్ మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. మహిళా సంఘాల సభ్యులు కూడా మనిషికి ఒక మొక్క నినాదంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ రవీందర్ మాట్లాడుతూ వన మహోత్సవాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభించారు. ప్రతి ఆడబిడ్డ కనీసం రెండు మొక్కలు నాటి సంరక్షించాలని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. ప్రతి ఇంటిలో మొక్కలు పెరిగితే రాష్ట్రం ఆకుపచ్చ తెలంగాణగా మారుతుంది అని పేర్కొన్నారు. ప్రకృతికి రుణం తీర్చుకుందాం.. మనం చెట్టును కాపాడితే, చెట్టు మనల్ని కాపాడుతుంది. పిల్లలను పెంచినట్టే మొక్కలను పెంచాలి. పిల్లల పేరుతో అమ్మలు కూడా రెండు మొక్కలు నాటి సంరక్షించాలి. ఇలా ప్రతి ఒక్కరు చురుకుగా పాల్గొంటే తెలంగాణ హరితవనంగా మారుతుందని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో అకౌంటెంట్ ఆఫీసర్ శివ కుమార్, ఇన్‌చార్జి రెవెన్యూ ఆఫీసర్ క్రాంతి కుమార్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మహేష్, మెప్మా సిబ్బంది టీఎంసి శ్రీరామ్, సీఓలు సంధ్యా, గంగారాణి, మహిళా సంఘాల సభ్యులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా వైఎస్సార్ జయంతి వేడుకలు



**చురకలు విలేకరి, కోరుట్ల, జులై 8 :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలిచిన దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు కోరుట్ల పట్టణంలో ఘనంగా నిర్వహించారు. జువ్వాడి భవన్ లో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. అనంతరం గంగాధర్ మాట్లాడుతూ పేదల పెన్నిధి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని, ఆయన పాలనను తరతరాలు మర్చిపోలేవని, ఆరోగ్యశ్రీ, ఫీజు రియింబర్స్మెంట్, ఇంద్రమ్మ ఇళ్ల నిర్మాణం, జలయజ్ఞం, రైతు రుణమాఫీ వంటి అనేక సంక్షేమ పథకాల ద్వారా ప్రజల హృదయాల్లో ఆయన చిరస్థాయిగా నిలిచారన్నారు. ఐదు సార్లు ఎమ్మెల్యేగా, నాలుగుసార్లు ఎంపీగా గెలిచిన వైయస్సార్ 2004లో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురాగలిగారని, ముఖ్యమంత్రిగా ఎన్నో హామీలను నెరవేర్చారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నేతలు ఎంఏ నయీమ్, మ్యాకల నర్సయ్య, చిటిమెల్లి రంజిత్ కుమార్ గుప్తా, ఎలేటి మహిపాల్ రెడ్డి, వసీ ఉర్ రహమాన్ వసీం, ఆడెపు మధు, ఎతిరాజం నర్సయ్య, నేతి శ్రీనివాస్, కటుకం దివాకర్, గోడికె రాములు, కోట గంగాధర్, రిజ్వాన్ పాషా, చిట్యాల లక్ష్మీనారాయణ, పెండెం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వైఎస్సార్ జయంతి వేడుకలు



**చురకలు విలేకరి, మెట్ పల్లి, జులై 8 :** బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి జయంతిని మంగళవారం మెట్ పల్లి పట్టణంలో కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. టీపీసీసీ సీనియర్ నాయకులు కొమిరెడ్డి కరంచంద్ ఆదేశాల మేరకు మంగళవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో స్థానిక పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆయన చిత్రపటానికి పూలదండ వేసి నివాళు లర్పించారు. ఈ మేరకు నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పెంట ప్రణయ్ మాట్లాడుతూ ప్రాంతీయ భేదం లేకుండా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో వెనుకబాటుకు గురైన తెలంగాణను అన్ని రంగాలలో అభివృద్ధి చేశారని, పార్టీలకతీతంగా పాలనలో సంపూర్ణ పారదర్శకత పాటించి ప్రజా శ్రేయస్సు కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేశారని కొనియాడారు. మాజీ శాసనసభ్యులు కొమిరెడ్డి రాములు ఎమ్మెల్యేగా కొనసాగిన కాలంలో నియోజకవర్గ పనుల నిమిత్తం ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి నివాసంలోకి లేదా ఆయన కార్యాలయంలోకి నేరుగా దూసుకు వెళ్లే వారని అన్నారు. రాములు అడిగిందే తడవుగా కోరుట్ల నియోజకవర్గం పై ప్రత్యేక శ్రద్ధ వహించి ప్రతి పనిని చేసి పెట్టే వారన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ నూతల రాజారెడ్డి, వార్డు కౌన్సిలర్ యమ రాజయ్య, మైనారిటీ జిల్లా ప్రెసిడెంట్ రఫిక్, సింగరి లక్ష్మణ్, గుమ్మిరియాల పోచయ్య, ఎండి తహసీన్, ఆకుల రాము అల్లె నాగరాజు దీటి దీపక్, ఎండి రైసొద్దీన్, ఎండి అజీమ్, పాపేష్ ,ఎండి షరీఫ్ ఉద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# కుటుంబానికి అండగా నిలిచిన ఎస్బిఐ లైఫ్ ఇన్సూరెన్స్

**-రూ.20లక్షల బీమా చెక్కు అందజేత**

**చురకలు విలేకరి, మెట్ పల్లి రూరల్, జులై 8 :** మెట్‌పల్లి మండలంలోని సత్తాక్కపల్లి గ్రామనికి చెందిన బక్కశెట్టి స్వామి ఇటీవలే గుండెపోటుతో మరణించగా వారి కుటుంబానికి ఎస్బిఐ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ అండగా నిలిచింది.అయితే బక్కశెట్టి స్వామి 20లక్షల స్మార్ట్ ఫార్చ్యూన్ బిల్డర్ ప్లాన్ ఇన్సూరెన్స్ ను తీసుకోగా ఇటీవల ప్రమాదవశాత్తు బక్కశెట్టి స్వామి గుండెపోటుతో మరణించడంతో నామినిగా ఉన్న అతని భార్య బక్కశెట్టి రాజేశ్వరికి ఇన్సూరెన్స్ కవరేజ్ లో వచ్చిన రూ 20,21,000 చెక్కును అందజేశారు.ఈ కార్యక్రమంలో డివిజనల్ సేల్స్ మేనేజర్ మూల అనిల్, టెర్రిటరి మేనేజర్ మహమూద్, ప్రెసిడెంట్ క్లబ్ మెంబర్ బైన ప్రశాంత్, గ్రామ నాయకులు పాల్గొన్నారు.




# కన్నవారిని చంపుతామంటున్న కొడుకు



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జులై 8 :** మేడిపల్లి మండల కేంద్రానికి చెందిన సురకంటి భూమ రెడ్డి,లక్ష్మీ అనే వృద్ధ తల్లిదండ్రులను కొడుకు లింగారెడ్డి,కోడలు పుష్పలత,మనుమడు రంజిత్ లు చంపుతామని బెదిరింపులకు గురిచేస్తున్నారని మంగళవారం జిల్లా ఎస్పీకి, సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జిల్లా సంఘానికి ఫిర్యాదు చేశారు.ఆ వినతిపత్రాల్లో తమ పేరు మీదున్న భూములను వారి పేరు మీద మార్చాలని,రైతు బంధు డబ్బులు వారికే ఇవ్వాలని తరచుగా కొట్టుతూ,చంపుతామని బెదిరింపులు చేస్తున్నందున తగు చర్యలు తీసుకోవాలని కోరారు. వీరి ఫిర్యాదు మేరకు కోరుట్ల ఆర్డీవో కార్యాలయంలో వృద్ధుల సంరక్షణ కింద కేసు దాఖలు చేశామని ,వేధింపులు మానక పోతే 3 మాసాల జైలు శిక్షతో పాటు జరిమానాకు వారు చట్ట ప్రకారం గురువుతారని సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్,కౌన్సెలింగ్ అధికారి పి.సి.హన్మంత రెడ్డి లు పేర్కొన్నారు.

# గిరిజనుల ఆరాధ్య దైవం సీత్లా భవాని వేడుకలు



**చురకలు విలేకరి, రాయికల్, జులై 8 :** గిరిజనుల ఆరాధ్యదైవమైన సీత్లా భవాని వేడుకలని మండల్ ఎస్టీ సెల్ అధ్యక్షుడు మలవత్ ప్రసాద్ అన్నారు. మంగళవారం రాయికల్ మండలంలోని ధావన్ పెల్లి, చింతలూరు గ్రామాల్లో సీత్లాభవాని వేడుకలు ఘనంగా నిర్వహించారు. గిరిజనుల సాంప్రాదాయం ఉట్టిపడేలా గిరిజన మహిళలు తమ వేషధారణతో నెత్తిన బోనాలతో, నృత్యాలు చేస్తూ ఊరేగింపుగా తండా పొలిమేరలో ఏర్పాటుచేసిన సీత్లాభవాని విగ్రహాల వద్దకు తరలివెళ్లారు. అక్కడ అమ్మవారికి నైవేద్యం పెట్టి పూజించారు. తమ ఆచారం ప్రకారం పొలిమేరలో కోళ్లు, మేకలను బలిఇచ్చి వాటిపై నుంచి పశువులను దాటించారు.ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని గిరిజనులు ప్రత్యేక పూజలు చేశారు. భక్తిశ్రద్ధతో వర్షాలు సమృద్ధిగా కురిసి పాడిపంటలు,పశువులు బాగుండాలని మొక్కలు చెల్లించారు. ఈ కార్యక్రమంలో పూజ పెద్దమనిషి అంజయ్య లక్ష్మణ్,బిక్కు, సురేష్, శ్రీరామ్,కిరణ్,సంతోష్, తిరుపతి,రవి,చందులాల్, శంకర్,నరేందర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఒక మార్పు అభివృద్ధికి మలుపు



**చురకలు విలేకరి,మెట్‌పల్లి, జులై 8 :** 100 రోజుల ప్రణాళికలో భాగంగా మంగళవారం మెట్ పల్లి మున్సిపల్ కమిషనర్ టి.మోహన్ 9వ వార్డులో నాళాలను జెసిబి ద్వారా చేసే పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పట్టణంలోని నాలాలను పారిశుధ్య సిబ్బందితో జెసిబి ద్వారా తీయించడం జరుగుతుందని, లోతట్టు ప్రాంతాలను గుర్తించి ప్రజలు, అప్రమత్తంగా ఉండాలని చెప్పడం జరిగిందని పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూస్తున్నామని, మురికి కాలువలు ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తూ మురికి నీరు నిలవకుండా చూడాలని సిబ్బందికి ఆదేశించడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ రత్నాకర్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు, ముజీబ్, ఎండి నిజాం, నరేష్, అశోక్, పారిశుద్య సిబ్బంది పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాల ప్రదాత వైఎస్సార్



**చురకలు విలేకరి, రాయికల్, జులై 8 :** సంక్షేమ పథకాల ప్రదాత ... అన్నదాతల ఆత్మబంధువు మాజీ ముఖ్యమంత్రి దివంగత వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని కాంగ్రెస్ పట్టణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మ్యాకల రమేష్,గోపి రాజారెడ్డి అన్నారు. మంగళ వారం రాయికల్ పట్టణ,మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దివంగత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 75వ జయంతి వేడుకలను వైఎస్ విగ్రహానికి ,చిత్రపటానికి పూలమాల వేసి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో నిరుపేద ప్రజలకు మెరుగైన వైద్యం అందేందుకు వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆరోగ్యశ్రీ పథకం ,104,108 సేవలు ప్రవేశపెట్టి నిరుపేద ప్రజల ప్రాణాలను కాపాడారని పేర్కొన్నారు.ఫీజు రీయింబర్స్‌మెంట్, రైతులకు ఉచిత విద్యుత్,వ్యవసాయ పనిముట్ల రాయితీ,జలయజ్ఞం ఇలా ఎన్నో పథకాల రూపంలో ఆయన ఎప్పటికీ చిరంజీవే కొనియాడారు.ఈ కార్యక్రమంలో హనుమాన్ ఆలయ కమిటీ చైర్మన్ దాసరి గంగాధర్, నాయకులు కొయ్యడి మహిపాల్, షాకీర్,బాపురపు నర్సయ్య,బత్తిని భూమయ్య,తంగేళ్ల రమేష్,షంషీర్,తలారి రాజేష్,మున్ను,హరీష్ రావు,రాజు దొర,వకీల్ మురళి,మండ రమేష్, కడకుంట్ల నరేష్,రాకేష్ నాయక్,ఏలేటి రాజేందర్,భూక్యా నందు,కొత్తపెల్లి గోపాల్,భూమా గౌడ్,బత్తిని నాగరాజు ,రాజీవ్,సాగర్, రాంకీ, సంతోష్, రాజేష్,రాజారెడ్డి, కాటిపెల్లి రాంరెడ్డి, మసుద్ ,రవి,కటుకం సాయి,సంతోష్, శివ, రాజేష్, కిశోర్,రాజారెడ్డి,నవీన్ తిరుపతి, షాబీర్,మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, గ్రామ శాఖ అధ్యక్షులు,వార్డు ఇన్చార్జీలు, ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్సార్ సేవలు చిరస్మరణీయం



**చురకలు విలేకరి, మెట్ పల్లి, జులై 8 :** మాజీ సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతిని పురస్కరించుకొని పట్టణంలోని టిపిసిసి డెలిగేడే కల్వకుంట్ల సుజిత్ రావు ఆదేశాల మేరకు మంగళవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు వైఎస్ఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. అనంతరం కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ తెలంగాణను భారత దేశంలోనే గొప్ప నగరంగా తీర్చిదిద్దిన మహా నాయకుడు ఎండాకాలం పంటలు నీళ్ల లేక సరిగా పండుతాలేవని ఆలోచించి వరద కాలువ అనే ఒక బ్రహ్మాండమైన కాలువను తవ్వించిన మహా నాయకుడన్నారు. ప్రధానంగా బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీల సంక్షేమానికి పెద్దపీట వేశారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్, మెట్ పల్లి కాంగ్రెస్ పార్టీ పట్టణ మాజీ అధ్యక్షులు ఖుతుబోద్దిన్ పాషా, రాష్ట్ర సేవాదళ్ ప్రధాన కార్యదర్శి అందె మారుతి, కోరుట్ల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ సెక్రటరీ అమ్ముల పవన్, యూత్ నాయకులు బైండ్ల శ్రీకాంత్, కోరే రాజు కుమార్, కోట మహేష్, నవీన్, శీను, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వైఎస్సార్ జయంతి



**చురకలు విలేకరి, గొల్లపల్లి, జులై 8 :** గొల్లపల్లి మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో మంగళవారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి 76 జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముస్కు నిశాంత్ రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా రాజశేఖర్ రెడ్డి చేసిన ఎన్నో సేవలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ భీమా సంతోష్, మాజీ సర్పంచులు చిర్ర గంగాధర్, రేవెళ్ళ సత్యనారాయణ గౌడ్, సరసాని తిరుపతి రెడ్డి, ఇర్నల రాజేశ్వర్ రావు, మాజీ ఎంపీటీసీ సభ్యులు దాసరి తిరుపతి గౌడ్, మాజీ ఉపసర్పంచ్ కొండ వెంకటేష్ గౌడ్, నాయకులు రాపల్లి గంగన్న, కొంద్ర గంగారెడ్డి, జేరిపోతుల కొమురయ్య, చెవులమద్ది గంగాధర్, కసారపు ప్రవీణ్ గౌడ్ కంది వెంకటేష్ జేరిపోతుల రాజేష్ ఎండి మజ్జు, ఓర్సు విజయ్, చెవులమద్ది గంగమల్లు, రామన్న, కొమురయ్య, సట్టా ఎల్లయ్య, నేరెళ్ళ దేవేందర్ గౌడ్, గడప రవి, నేరెళ్ళ మహేష్, రవి, కట్ట లక్ష్మణ్, నక్క రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మెరుగైన విద్య



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట జూలై 08 :** ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మెరుగైన విద్య అందిస్తున్నామనీ , విద్యార్థులు ఉచిత విద్యను సద్వినియోగం చేసుకోవాలని క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు.తేదీ 08-07-2025 రోజున జిల్లా ఇంటర్మీడి యట్ విద్యాధికారి వై.శ్రీనివాస్ ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించారు.అడ్మిషన్లు పెంచాల న్నారు.ఈసందర్భంగా డి.ఐ.ఇ.ఓ వై.శ్రీనివాస్ విద్యార్థులు నుద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మెరుగైన ఉచిత విద్యను అందిస్తున్నానీ, కార్పొరేట్ కళాశాలలకు దీటుగా అనుభవజ్ఞులైన ఉపన్యాసకులచే బోధన చేస్తున్నామనీ అన్నారు. విద్యార్థులు ఉపన్యాసకులు చెప్పే పాఠాలు శ్రద్ధగా వినాల నీ, ఉత్తమ ఫలితాలు సాధించాలని అన్నారు. ఖాన్ అకాడెమీ, ఫిజిక్స్ వాలా ప్రముఖ కోచింగ్ సంస్థలు చేత ప్రభుత్వ విద్యార్థులకు జె.ఈ, ఎంసెట్, నీట్ పోటీ పరీక్షలకు ఉచిత తరగతులు నిర్వహించబడుతాయనీ, ప్రభుత్వ విద్యను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఇప్పుడు ఉన్నత రంగాల్లో ఉన్నవారు ప్రభుత్వ విద్యాలయాల్లో చదివిన వారేననీ అన్నారు.చక్కగా చదివి తల్లిదండ్రులకు కళాశాలకు పేరు తేవాలని అన్నారు.జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి వై.శ్రీనివాస్, ఇంచార్జీ వాసరవేణి పర్శరాములు, అధ్యాపకులు క్యాతం సత్యనారాయణ, మాదాసు చంద్రమౌళి, చెరుకు భూమక్క, బుట్ట కవిత, నీరటి విష్ణు ప్రసాద్, జాతోతు శ్రీనివాస్, అనుముల రవిచంద్ర,గజ్జెల గంగాధర్, వెల్దండి సౌమ్య,అగోలం గౌతమీ, బోధనేతర సిబ్బంది వి.విమల్ కుమార్, షాహినా సుల్తానా తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్సార్ పథకాలు చిరస్మరణీయం



**చురకలు విలేకరి, ధర్మపురి, జులై 8 :** ధర్మపురి పట్టణంలోని నంది చౌక్ వద్ద దివంగత మాజీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్సార్ 76వ జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ నాయకులు వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ధర్మపురి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంగనభట్ల దినేష్ మాట్లాడుతూ వైఎస్ఆర్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేసి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని 108 సేవలు, రాజీవ్ ఆరోగ్య శ్రీ , ఫీజు రీయింబర్స్మెంట్, పావలా వడ్డీకి రుణాలు, తదితర పథకాలు అమలు చేసి చిరస్మరణీయంగా నిలిచారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ జక్కు రవీందర్, మండల పార్టీ ఉపాధ్యక్షుడు వేముల రాజేశ్,జిల్లా ఎస్సి సెల్ చిలుముల లక్ష్మణ్, పట్టణ అధ్యక్షుడు చిపిరిశెట్టి రాజేశ్,నాయకులు సిపతి సత్యనారాయణ, సంగి ఆనంద్, ఓజ్జల లక్ష్మణ్, స్తంభంకాడి గణేష్,చిట్టనౌజ్ రమేష్,గాజు సాగర్,రాపర్తి సాయి కిరణ్, రమణ,అయ్యోరి మహేష్,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థినికి సన్మానం




**చురకలు విలేకరి,మెట్‌పల్లి, జులై 8 :** మెట్ పల్లి జ్ఞానోదయ డిగ్రీ హాండ్ పీజీ కళాశాల ఆధ్వర్యంలో మంగళవారం కళాశాలకు చెందిన విద్యార్థిని ఫిదా నశ్రీన్ కు ఐసెట్లో ఎంబీఏ, ఎంసీఏ ప్రవేశ పరీక్షల్లో 2076 ర్యాంకు సాధించగా కళాశాల కరస్పాండెంట్ ఇల్లెందుల శ్రీనివాస్, అధ్యాపక బృందం విద్యార్థిని ఘనంగా శాలువాతో సన్మానించారు. తమ కళాశాల విద్యార్థిని అద్భుతంగా ర్యాంకు సాధించడం చాలా సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ వెంకట కుమార్, వైస్ ప్రిన్సిపాల్ రాజు, అధ్యాపక బృందం విద్యార్థిని ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## గీత కార్మికుల సౌలభ్యం కోసం కాటమయ్య కిట్లు

**-ఎక్సైజ్ ఎస్సై శ్రీనివాస్**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ (అంతర్గాం) జూలై 8 :** గీత కార్మికుల సౌలభ్యం కోసం ప్రభుత్వపరంగా కాటమయ్య కిట్లు అందజేయడం జరుగుతుం దని ఎక్సైజ్ శ్రీనివాస్ అన్నారు. మంగళవారం పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం ఎక్లాస్పూర్ గ్రామంలో ప్రభుత్వం గీత కార్మికుల రక్షణ కోసం ప్రవేశపెట్టిన కౌటమయ్య రక్షణ కవచాలని ఆప్కారి ఎస్సై శ్రీనివాస్ పంపిణీ చేయడం జరిగింది . ఈ సందర్భంగా ఆప్కారి ఎస్సై శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వం గీత కార్మికులకు ఈత చెట్లు తాటి చెట్లు ఎక్కేటప్పుడు ఎలాంటి ఆపద రాకుండా మోతాదులు ద్వారా ఇబ్బందులు ఎదుర్కోవడం జరుగుతుందని కౌటమయ్య రక్షణ కవచం పై గీత కార్మికులకు అవగాహన కల్పించి రక్షణ కోసం గ్రామంలోని గీత కార్మికులకు రక్షణకవచం పంపిణీ చేయడం జరిగిందని ఆప్కారి ఎస్సై శ్రీనివాస్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆప్కారి ఎస్సై శ్రీనివాస్, కానిస్టేబుల్స్ శ్రావణ్, రాజకుమార్ ,నరేష్ ,ట్రైనర్స్ బత్తిని శ్రీనివాస్ గౌడ్,మూల మల్లేష్ గౌడ్,తోడేటి జితేందర్ గౌడ్, మెండగొని బుచ్చగౌడ్,గౌడ సంఘం అధ్యక్షులు గంగాధరి శ్రీనివాస్ గౌడ్,గోరుక.సాగర్,ఆకనపల్లి సోమనపల్లి, ఎక్లాస్పూర్ గ్రామాల గౌడ సంఘం కులస్తులు తదితరులు పాల్గొన్నారు.

# అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో ఘనంగా సాంస్కృతిక కార్యక్రమాలు

**చురకలు ప్రతినిధి కరీంనగర్ జూలై 8 :** విద్యార్థులకు సాంస్కృతిక కార్యక్రమాల పట్ల అవగాహన ఉండాల ని మరియు వాటిలో పాల్గొనేందుకు తల్లిదండ్రులు ప్రోత్సాహాన్ని అందించాలని తద్వారా వారికి చదువు పట్ల శ్రద్ధ పెరుగుతుందని మరియు విజయం పట్ల ఆసక్తి కలుగుతుందని అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డా.వి. నరేందర్ రెడ్డి కరీంనగర్లోని అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసినటువంటి పలు సాంస్కృతిక కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా హాజరై వారు మాట్లాడారు.



ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులకు సాంస్కృతిక కార్యక్రమాల పట్ల చక్కటి శిక్షణ ఇప్పించాల్సిన అవసరం ఎంతగానో ఉందని తద్వారా వారికి వివిధ రంగాలలో ఆసక్తి పెరుగుతుందని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదని చెప్పారు విద్యార్థులకు విద్యతో పాటు సామాజిక అవగాహన ఉండాలని తద్వారా వారికి విద్య పట్ల ఆసక్తి పెరుగుతుందని మరియు పోటీతత్వాన్ని పెంపొందించుకుంటారని వారు చెప్పారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల ప్రదర్శించినటువంటి పలు సాంస్కృతిక కార్యక్రమాలు మరియు నృత్యాలు చాలా ఆలోచింపచేసాయి. వేడుకలలో భాగంగా పలు పాఠశాలల ప్రిన్సిపాల్స్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు మరియు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి పరామర్శ



**చురకలు విలేఖరి వీణవంక జులై 08 :** కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలంలోని వెల్ది గ్రామానికి చెందిన ఇటీవలే మృతి చెందిన కలకుంట్ల మాణిక్యమ్మ..కుటుంబ సభ్యులను మంగళవారం రైతు ప్రజాసంఘాల సమాఖ్య జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు కలిసి పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. మూడు దశాబ్దాలకు పైగా మాణిక్యమ్మ ,రఘునాథ రావు ఇంటికి వచ్చిన ప్రజలకు , గ్రామానికి వచ్చిన అన్ని రాజకీయ పార్టీల నాయకులకు అధికారులను వారి కుటుంబ సభ్యులు ఆప్యాయంగా పలకరించి అందరికీ భోజన సౌకర్యం కల్పించి అన్నదాతలుగా నిలిచారని అన్నారు.

# మాజీ సర్పంచ్ వేముల వెంకట్రాజంకు కన్నీటి వీడ్కోలు

**చురకలు విలేఖరి చిగురుమామిడి, జులై 8 :** నమ్మిన సిద్ధాంతం కోసం అహర్నిశలు కష్టపడుతూ తుది శ్వాస విడిచే వరకు కమ్యూనిస్టు పార్టీలో కొనసాగిన వేముల వెంకట్రాజం మరణం భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐకి, వారి కుటుంబానికి తీరని లోటని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మర్రి వెంకటస్వామి పేర్కొన్నారు. మంగళవారం ఉదయం తుదిశ్వాస విడిచిన వేముల వెంకట్రాజం మృతదేహంపై వెంకటస్వామి పూలమాల వేసి నివాళులర్పించారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు,మాజీ జడ్పీటీసీ అందె స్వామి,మండల కార్యదర్శి నాగెల్లి లక్ష్మారెడ్డి లతో పాటు జిల్లా కార్యవర్గ కౌన్సిల్ సభ్యులు వెంకట్రాజం మృతదేహంపై రెడ్ క్లాత్ మరియు సిపిఐ జెండా కప్పి నివాళు లర్పించారు.సందర్భంగా మర్రి వెంకటస్వామి మాట్లాడుతూ ఇందుర్తి ప్రాంతంలో సిపిఐ బలోపేతం కోసం నాడు గునుకుల జనార్ధన్ రెడ్డి, ముస్కు రాజిరెడ్డి,కూన ముత్యాలు,గునుకుల రాంరెడ్డి లతో కలిసి పనిచేశారని,1980 ప్రాంతంలో సిపిఐ నాయకులపై అనేక దాడులు, హత్యలు జరిగాయని అయినప్పటికీ మొక్కవోని ధైర్యంతో పార్టీని నమ్ముకొని కార్యకర్తలకు అండగా నిలిచిన నాయకుడు వెంకట్రాజం అని, అప్పటినుండి పార్టీ బలోపేతం కోసం ప్రజాప్రతినిధుల గెలుపు కోసం నిరంతరం కష్టపడుతూ పనిచేశాడని,ఇందుర్తి గ్రామ సర్పంచ్ గా,ఎంపీటీసీగా గెలిచి అటు ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఇటు గ్రామ అభివృద్ధి కోసం శక్తి వంచన లేకుండా కృషి చేశాడని, చిగురుమామిడి మండల పరిషత్ అధ్యక్షులుగా కొంతకాలం పనిచేసి మండలంలోని అన్ని గ్రామాల ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేయడంతో పాటు గ్రామాల అభివృద్ధిలో కూడా కీలక పాత్ర పోషించారని



వెంకటస్వామి పేర్కొన్నారు.సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె స్వామి, మండల కార్యదర్శి నాగెల్లి లక్ష్మారెడ్డి లు మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాలలో పార్టీ పటిష్టత కోసం అహర్నిశలు కృషి చేశారని, ప్రధానంగా ఇందుర్తి ప్రాంతంలో ఎన్ని ఆటంకాలు ఎదురైనా నమ్మిన సిద్ధాంతం కోసం ప్రజల కోసం చేశాడని, అనేక పోరాటాలలో కీలక భూమిక పోషించిన వ్యక్తి అని,నీతి,నిజాయితీగా ఉండి విలువలతో కూడిన జీవితాన్ని గడిపారని అలాంటి గొప్ప మహోన్నతమైన వ్యక్తి వెంకట్రాజం మృతి అత్యంత బాధాకరమని ఆయన మరణం బాధాకరమని అన్నారు.అంత్యక్రియల్లో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కొయ్యడ సృజన్ కుమార్,గూడెం లక్ష్మి,కసిరెడ్డి సురేందర్ రెడ్డి,కిన్నెర మల్లవ్వ, జిల్లా కౌన్సిల్ సభ్యులు అందె చిన్న స్వామి, కాంతాల శ్రీనివాస్ రెడ్డి,బూడిద సదాశివ,కంది రవీందర్ రెడ్డి,రైతు సంఘం మండల అధ్యక్షులు కోమటిరెడ్డి జయపాల్ రెడ్డి, సీపీఐ శాఖ కార్యదర్శులు ఎం.డి.ఉస్మాన్ పాషా,ఇల్లందుల రాజయ్య, మాజీ సర్పంచ్ బోయినీ మొండయ్య తదితరులు పాల్గొన్నారు

## తిమ్మాపూర్ ఆదర్శ పాఠశాల

# ఉపాధ్యాయుడికి డాక్టరేట్



**చురకలు విలేఖరి,తిమ్మాపూర్ జూలై 08 :** తిమ్మాపూర్ ఆదర్శ పాఠశాలలో పనిచేస్తున్న పిజిటి సివిక్స్ లకావత్ బాలాజీ ఉపాధ్యాయులుకు రాజనీతి శాస్త్రంలో గౌరవ డాక్టరేట్ నిన్న నిర్వహించిన కాకతీయ విశ్వవిద్యాలయం 23వ స్నాతకోత్సవం లో గవర్నర్ గారి చేతుల మీదుగా డాక్టరేట్ పట్టా అందుకున్న సందర్భం లో ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ వనజ ఉపాధ్యాయ బృందం వారిని సన్మానించడం జరిగింది.

# రాజన్న జోన్ స్థాయి తెలంగాణ స్టేట్ పోలీస్ డ్యూటీ మీట్ పోటీలు ముగింపు

**చురకలు ప్రతినిధి కరీంనగర్ జూలై 8 :** కరీంనగర్ పోలీస్ కమీషనరేట్ కేంద్రంగా,రాజన్న జోన్ III స్థాయి తెలంగాణ స్టేట్ పోలీస్ డ్యూటీ మీట్ పోటీలు సోమవారం నాడు ఘనంగా ప్రారంభం కాగా మంగళ వారం నాడు ముగిసినవి. ఈ డ్యూటీ మీట్ లో ప్రధానంగా ఆరు విభాగాల్లో పోటీలు నిర్వహించారు. అవి సైంటిఫిక్ ఎయిడ్స్ టు ఇన్వెస్టిగేషన్, యాంటీ సబాటేజ్ చెక్, కంప్యూటర్ అవేర్నెస్ కాంపిటీషన్, డాగ్ స్క్వాడ్ కాంపిటీషన్, పోలీస్ ఫోటోగ్రఫీ మరి యు పోలీస్ వీడియోగ్రఫీ.వీటిల్లో విజేతలుగా నిలిచిన వారిని ఎంపిక చేసి వరంగల్ లో జరగనున్న రాష్ట్ర స్థాయి డ్యూటీమీట్ పోటీలకు పంపించనున్నారు.

**విభాగాల వారీగా డ్యూటీ మీట్ పోటీల్లో విజేతలు:**

1. సైంటిఫిక్ ఎయిడ్స్ టు ఇన్వెస్టిగేషన్ విభాగంలో ఫోరెన్సిక్ సైన్స్ వ్రాత పరీక్ష యందు. కరీంనగర్ కమిషనరేట్ గంగాధర పోలీస్ స్టేషన్




పనిచేస్తున్న వంశీకృష్ణ బంగారు పతకం సాధించగా, కామారెడ్డి జిల్లా గాంధారి పోలీస్ స్టేషన్లో ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న ఆంజనేయులకు వెండి పతకం రాగా, కరీంనగర్ పోలీస్ కమిషనర్ లోని కేశపట్నం పిఎస్ నందు ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న శేఖర్ రెడ్డి కాంస్య పతకం సాధించారు.

**క్రైమ్ ఇన్వెస్టిగేషన్ అండ్ క్రిమినల్ చట్టాలు విభాగం నందు**

సిద్దిపేట కమీషనరేట్ లోని రాయపోల్ పోలీస్ స్టేషన్ ఎస్సై రఘుపతి బంగారు పతకం సాధించిగా , కమీషనరేట్ లోని పోలీస్ స్టేషన్ జి నరేందర్ రెడ్డి వెండి పతకం, కామారెడ్డి జిల్లా పోలీస్ స్టేషన్ ఎస్ఐ కే విజయ్ కాంస్య పతకాలు సాధించారు.

**మెడికల్ లీగల్ టెస్ట్**

కరీంనగర్ కమిషనరేట్ చొప్పదండి సర్కిల్ ఇన్స్పెక్టర్ ఏ ప్రదీప్ కుమార్ బంగారు పతకం సాధించగా, సిద్దిపేట కమిషనర్ కు చెందిన ఎస్ఐ రఘుపతి వెండి పతకం, కరీంనగర్ పోలీస్ కమిషనర్ కు చెందిన గంగాధర్ ఎస్సై వంశీకృష్ణ కాంస్య పతకాలను సాధించారు.

**లిఫ్టింగ్ అండ్ ప్యాకింగ్ ఆఫ్ ఎగ్జిబిట్స్ పరీక్షలో.**

కామారెడ్డి ఎస్సై ఆంజనేయులు కు బంగారుపతకం సాధించగా, కరీంనగర్ కమిషనరేట్ చెందిన ఎస్సై యూనస్ కు వెండి పతకం, మెదక్ జిల్లా ఎస్సై శంకర్ కాంస్య పథకాలను సాధించారు.

**ఫింగర్ ప్రింట్ సైన్స్ నందు,**

కరీంనగర్ కమిషనరేట్కు చెందిన ఎస్ఐ యూనస్ గోల్డ్ మెడల్ సాధించగా,కామారెడ్డి జిల్లాకు చెందిన ఎస్ఐ ఆంజనేయులు సిల్వర్ మెడల్, కరీంనగర్ కమిషనరేట్ కు చెందిన ఎస్ఐ బి వంశీకృష్ణ బ్రాంజ్ మెడల్ సాధించారు.

**క్రైమ్ సీన్ ఫోటోగ్రఫీ పరీక్షలో,**

కామారెడ్డి జిల్లాకు చెందిన ఎస్సై ఆంజనేయులు బంగారు పతకం సాధించగా,కరీంనగర్ కమిషనర్ కు చెందిన ఎస్ఐ యూనస్ వెండి పతకం సాధించగా, రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందిన ఎస్ఐ సిహెచ్ గణేష్ కాంస్య పతకాలను సాధించారు.

**పోలీస్ పోర్ట్రైట్ పరీక్షల్లో,**

రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందిన పోలీస్ కానిస్టేబుల్ ప్రసన్న కుమార్ గోల్డ్ మెడల్ సాధించగా, కామారెడ్డి జిల్లా కు చెందిన ఎస్ లక్ష్మీనారాయణ సిల్వర్ మెడల్ సాధించగా, మెదక్ జిల్లాకు చెందిన ఎండి అశ్వక్ బ్రాంజ్ మెడల్ సాధించారు .

**2. యాంటీ సాబెటేజ్ చెక్లో**

గ్రౌండ్ సర్చ్ నందు,కరీంనగర్ కమీషనరేట్ కు చెందిన వి సంతోష్ వి వెంకటేష్ పోలీస్ కానిస్టేబుల్ లో గోల్డ్ మెడల్ సాధించగా, మెదక్ జిల్లాకు చెందిన పోలీస్ కానిస్టేబుల్ ఎస్ రవీందర్ జై నర్సింహులు సిల్వర్ మెడల్ సాధించారు.

**రూమ్ సర్చ్ నందు.**

రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందిన పోలీస్ కానిస్టేబుల్స్ అయిన ఎం శ్రవణ్ కుమార్ జి కిరణ్ కుమార్ లు బంగారు పతకం సాధించగా, కరీం నగర్ కమిషనరేట్ కు చెందిన పోలీస్ కానిస్టేబుళ్ళు ఈ చంద్రమోహన్, బి కిరణ్ కుమార్లు సిల్వర్ మెడల్ సాధించారు.

**వెహికల్ సెర్చ్ నందు,**

సిద్దిపేటకమీషనరేట్ కు చెందిన పోలీస్ కానిస్టేబుల్ అయిన బి శ్రీనివాస్ ఎం శంకర్ లకు గోల్డ్ మెడల్ రాగా, కామారెడ్డి జిల్లాకు చెందిన పోలీస్ కానిస్టేబుల్ అయిన పి ఎల్లారెడ్డి రామచంద్రం లకు సిల్వర్ మెడల్ సాధించగా, కమిషనర్కు చెందిన ఎస్.ఎస్ శ్రీనివాస్, వి రాజులకు బ్రాంజ్ మెడల్స్ దక్కినవి.

**యాక్సెస్ కంట్రోల్ నందు,**

మెదక్ జిల్లాకు చెందిన పోలీస్ కానిస్టేబులు ఎం దుర్గాప్రసాద్, కే సిద్ధిరాములు గోల్డ్ మెడల్ సాధించగా , కరీంనగర్ కమిషనరేటుకు చెందిన పోలీస్ కానిస్టేబుల్ టి రమేష్, ఏ మహేష్ లకు సిల్వర్ మెడల్ రాగా, సిద్దిపేట కమిషనర్ కు చెందిన పోలీస్ కానిస్టేబుళ్లు ఎస్ఎస్ శ్రీకాంత్ లకు బ్రాంజ్ మెడల్ దక్కినవి.